నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 18 నవంబర్ 2024 | పేజీలు 9


## తిరుమలలో వైభవంగా కార్తీక స్నపన తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** పవిత్ర కార్తీకమాసంలో నిర్వహించే కార్తీక వన భోజన మహోత్సవంలో భాగంగా ఆదివారం తిరుమల వైభవోత్సవ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామివారికి స్నపన తిరుమంజనం అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం మలయప్పస్వామి వారు, ఉభయనాంచారులను ఊరేగింపుగా వైభవోత్సవ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవాలకు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. సాధారణంగా కార్తీకమాసంలో పార్వేట మండపంలో టీటీడీ వనభోజనం నిర్వహిస్తుంది. అయితే భారీ వర్ష హెచ్చరికల నేపథ్యంలో ఈ ఏడాది వేదికను తిరుమల ఆలయం ఎదురుగా ఉన్న వైభవోత్సవ మండపానికి మార్చారు. స్నపనం అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వీజీఓ సురేంద్ర, పేష్కర్ రామకృష్ణ పాల్గొన్నారు.




## చైన్‌స్నాచింగ్ ముఠా సభ్యులు అరెస్ట్

### బంగారు 392 గ్రాములు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్ డివిజన్ పరిధిలోనిపుంగనూరు, చౌడేపల్లి, బైరెడ్డిపల్లె, గంగవరం పలమనేరు ముదివేడు, రామసముద్రం, రాళ్ళబుదుగురు, మండలాల్లోని ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి స్నాచింగ్‌కి పాల్పడుతున్న ముఠా సభ్యులను ఆదివారం ఉదయం పలమనేరు డిఎస్పి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంత చందోలు, పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంత చందోలు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసుకొని ద్విచక్ర వాహనాలపై వెళ్ళుతూ మహిళల మెడలో ఉన్న మంగళ సూత్రాలను, తాళి బొట్టులను, చైన్స్‌ల లాక్కొని వెళ్లేవారు. వారిని పట్టుకోవడానికి ఒక క్రైమ్ పార్టీని ఏర్పాటు చేసినారు. ఇందులో చౌడేపల్లి మండలంలో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి మండలంకు చెందిన చంద్రశేఖర్, హరికృష్ణ, అన్నమయ్య జిల్లా మదనపల్లి టౌన్ చెందిన దాసరి నాగరాజు, భాస్కర్, అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండ లానికి చెందిన భావజాన్, చిత్తూరుజిల్లా చౌడేపల్లి మండలం మడు కూరు గ్రామానికి చెందిన లక్ష్మీపతి, పవన్ కుమార్ అన్నమయ్య జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందినవారు. వీరు 12 చోట్ల ఒంటరిగా ఉన్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్ దొంగతనములు చేసి సుమారు 332 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగలించారు. దాని మొత్తం విలువ25, లక్షల74, వేలు రూపాయలు ఉందని తెలిపారు. వీరు చాకచక్యంగా చంద్రశేఖర్, హరికృష్ణ, బెంగళూరులో మోటార్ సైకిల్ దొంగతనాలు చేసి వాటిని ఉపయోగించి చిత్తూరు అన్నమయ్య జిల్లాలలో చైన్ స్నాచింగ్ చేసేవారు. ఏ పోలీస్ స్టేషన్లో ఇంతవరకు క్రైమ్ రికార్డు లేదన్నారు. వీరిపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి అరెస్టు చేశామన్నారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్ సూచనలతో 1-11-2024 చైన్ స్నాచింగ్ ముద్దాయిల గురించి విస్తృతంగా గాలింపు చేపట్టారు. 15వతేదీ మినీ బైపాస్ రోడ్డు పుంగనూరు టౌన్‌లో ఒక మహిళ మెడలో చైను తెంపుకొని పారిపోతున్న ముద్దాయిని పోలీసులతో పాటు అక్కడే ఉన్న కొంతమంది ప్రజలు అతనిని వెంబడించారు. అతను తప్పించుకుని వెళుతున్న సమయంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై లోకేష్,17-11-2024 ఉదయం ముద్దాయినిపట్టుకొని అరెస్ట్ చేశారు.3 బంగారు చైన్స్ వీటి బరువు సుమారు 69 గ్రాములు దాని విలువ మొత్తం 6లక్షలు ఒక మోటార్ సైకిల్

మిగతా 2లో

## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఈఓ ప్రమాణ స్వీకారం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఈఓ జె.శ్యామలరావు ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు ఎక్స్-అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈఓ శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం అడిషనల్ ఈఓ శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ బోర్డు సభ్యునిగా ప్రమాణస్వీకారం చేయడం శ్రీవారు ఇచ్చిన పవిత్రమైన అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్య వాదాలు తెలియజేశారు. గత ఐదు నెలలుగా టీటీడీలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పన, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. తిరుమలలో దళారులను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా టీటీడీ బోర్డు ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈఓలు లోకనాథం, భాస్కర్, వీజీవో సురేంద్ర, పేష్కార్ రామకృష్ణలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధికార లాంఛనాలతో నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు

### తమ్ముడి పాడె మోసిన సీఎం చంద్రబాబు, లోకేష్, కుటుంబ సభ్యులు
### నారావారిపల్లెలో ముగిసిన రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు



5 లో

### తిరుపతి రైల్వే స్టేషన్‌లో " ఏఏహెచ్‌టి" ఆపరేషన్ ద్వారా

## ఎనిమిది మంది మైనర్ల రక్షణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శనివారం గుడూరు-తిరుపతి మధ్య నడిచే ట్రైన్ నంబర్ 12644 (హజ్రత్ నిజాముద్దీన్-తిరువనంతపురం ఎక్స్‌ప్రెస్)లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) గవర్నమెంట్ రైల్వే పోలీస్ (జిఆర్‌పి), బచ్పన్ బచావో ఆందోళన్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో ఐపీఎఫ్/తిరుపతి కే. మధుసూదన్, బిబిఎ రాష్ట్ర కోఆర్డినేటర్ తిరుపతి రావు, బిబిఏఏపిఓ కల్లేపల్లి శ్రీకాంత్ నేతృత్వంలో ఎనిమిది మంది మైనర్ పిల్లల (ఏడుగురు బాలురు, ఒక బాలిక)ను చిత్తూరు జిల్లాలో పరిశ్రమలకు తరలిస్తున్నప్పుడు రక్షించారు.

పిల్లలు తమ తల్లిదండ్రులను ఏజెంట్లు బలవంతం చేసి, టిక్కెట్లు ఏర్పాటు చేసి, నాగ్‌పూర్‌లో ట్రైన్‌లో ఎక్కించారని వెల్లడించారు. తిరుపతికి రాగానే, ఈ పిల్లలను రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. బాలురు తిరుపతి లో గల ప్రభుత్వ బాలుర గృహమునకు, బాలిక తిరుపతిలో గల ప్రభుత్వ బాలికల గృహమునకు, అప్పగించడం జరిగింది. నేరానికి పాల్పడిన ముగ్గురు మానవ అక్రమ రవాణాదారులను తిరుపతి అదుపులోకి తీసుకుని, శనివారం జిఆర్‌పి తిరుపతికి అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.



## మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నారా రామ్మూర్తి అంత్యక్రియలకు పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారాలోకేష్‌కు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం నారా రామమూర్తి నాయుడు పార్థివ దేహాన్ని తీసు కుని నారావారిపల్లికి మంత్రితో పాటు వెళ్లారు. నారా రామమూర్తి నాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించి అనంతరం అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## నారా రామ్మూర్తినాయుడుకి నివాళులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు పార్థివ దేహానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి నివాళులర్పించారు. నాయకు లు సందర్భనార్థం నారావారిపల్లి లో రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని ఉంచారు. ఈ మేరకు ఆదివారం నారావారి పల్లికి చేరుకుని నారా రామ్మూర్తి నాయుడు భౌతిక గాయానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు. గంజి సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ నెల్లూరు రాజయ్య నివాళులర్పించారు.



## మిస్టర్ చెఫ్ బిర్యాని సెంటర్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్థానిక గ్రూప్ థియేటర్ ఎదురుగా నూతనంగా గురు ప్రసాద్, రామచంద్ర రెడ్డి, పవన్ కుమార్ ఏర్పాటు చేసిన హైదరాబాదు మిస్టర్ చెఫ్ బిర్యానీ సెంటర్ ను నగర మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నిర్వా హకులు మాట్లాడుతూ మాస్టర్ చెఫ్ హైదరా బాద్‌కు చెందిన రుచులను జిల్లా ప్రజలకు అందించేందుకు మిస్టర్ చెఫ్ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. నాణ్యమైన మసాలా దినుసులను వినియోగిస్తూ నేచురల్ టేస్టు లభించే విధంగా అక్కడ మాస్టర్లచే అన్ని రకాల మాంసాహార వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ముందుగా మేయర్‌కు ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రజలకు సులువైన మార్గంలో అందించేందుకు స్విగ్గి జొమాటో లను వినియోగించుకొని తమకి అవసరమైన ఆహార పదార్థాలను ఆర్డర్ చేసుకోవచ్చు అన్నారు. అనంతరం మేయర్ మిస్టర్ చెఫ్ బిర్యానీ సెంటర్ ను పరిశీలించి నూతన వంటకాలను నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారతీయ కళా భావితరాలకు అందించాలి

### వేదిక్ వర్సిటీ వీసీ డాక్టర్ రాణి సదాశివమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శకమైన కళా సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని వేదిక్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ రాణి సదాశివమూర్తి తెలిపారు. టీటీడీ హిందూ ధర్మపరిషత్ సౌజన్యంతో శ్రీపద్మనాభ నేషనల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ మహతి కళాక్షేత్రంలో చేపడు తున్న నాటకోత్సవాలు. ఆది వారంతో రెండవ రోజుకు చేరు కున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమానికి వేదిక్ వర్సిటీ వీసీ డాక్టర్ సదాశివమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కళ అంటే అమ్మ వారని, దైవంస్వరూపమైన ఈ కళలను ఆదరించి గౌరవించడం మన తెలుగు వారి బాధ్యత అని తెలిపారు. ఇతిహాసాలైన రామాయణం, భారతం, భాగవతం వంటి ఇతిహాసాలను తెలియజేసే ఈ కళారూపాలను పరిక్షిస్తూ వాటి వైభవాన్ని మరింత విస్తృం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీపద్మనాభ నేషనల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థలు ఇలాంటి కళా వికాస కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.



అనంతరం నాట్య రవళి డ్యాన్స్ అకాడమీ వరలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాభినయం అలరింపజేసింది. అనంతరం శ్రీకృష్ణ నాటక కళా మండలి వారిచే ప్రదర్శించిన 'శ్రీరామాంజనేయ యుద్ధం' పద్యనాటకం పౌరాణిక వైభవాన్ని ఆవిష్కరించి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం అతిథితో పాటు కళాకారులను జ్ఞాపికలతో నిర్వాహకుడు కస్తూ పద్మనాభన్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, కేఎన్.రాజా, జి.ఎన్. కోటేశ్వరరావు. దామోదరరెడ్డి రవి కళాకారులు తదితరు లు పాల్గొన్నారు.




## చైన్ స్నాచింగ్ ముఠా సభ్యులు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

విలువ 50 వేలు మొత్తం 6 లక్షల 50 వేలు తెలిపారు. ముద్దాయి లోన్ యాప్ ద్వారా డబ్బులు తీసుకొని అప్పుల పాలై ఇచ్చిన వారికి తిరిగి ఇవ్వకుండా దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ప్రసాద్ నాయక్, పుంగనూరు మండలం సుగాలి మిట్ట గ్రామానికి చెందిన ఆర్టీసీ డిపోలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ ముద్దాయిలను పట్టుకోవడానికి క్రైమ్ పార్టీ పోలీసులైన శ్రీనివాసులు ఏఎస్ఐ, అల్లావుద్దీన్, శశిధర్, బాలాజీ, వెంకటరమణ, రెడ్డప్ప, ఎల్లప్ప, వీరి అందరికీ ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా రివార్డ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు సిఐ నరసింహారాజు, గంగవరం సీఐ ప్రసాద్, శ్రీనివాసులు, చౌడేపల్లి సిఐ రాంభూపాల్, పుంగనూరు సిఐ మురళీమోహన్, సీఐ భాస్కర్, ఎస్సై స్వర్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.




## ఆన్‌లైన్ మోసాలకు బలి కావద్దు : సీఐ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు బలి కావద్దని, అపరిచిత మెస్సేజ్‌లు పట్ల జాగ్రత్తగా ఉండాలని అనతి కాలం కాలంలోనే అధిక డబ్బులు సంపాదించాలని ఆశతో విద్యావంతులు సామాన్య ప్రజలు మోసపోతున్నారని నాయుడు పేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగా హన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు విద్యార్థులు వివరించాలన్నారు. మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటీపీ షేర్ చేయడం, ఆన్లైన్లో ఉద్యోగాల కోసం వెతకడం, ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం మొబైల్స్ ఫోన్లోకి వచ్చే అనుమానిత లింక్స్ క్లిక్ చేయగానే మన అకౌంట్‌లో ఉన్న డబ్బులు ఖాళీ అవుతాయన్నారు. లోన్ యాప్లకు దూరంగా ఉండాలని, కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్లో అసలు వెతుకవద్దని, ఆయా సంస్థల అధికారిక వెబ్సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నెంబర్లను పొందాలని సూచించారు. అపరిచిత నెంబర్ల నుంచి ఫేస్బుక్ వాట్సప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దని తెలిపారు. లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్లను నమ్మొద్దు వంటి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్ కుదయల్ చేయాలన్నారు.



**ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి...** ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే వాటిని ఉల్లంఘించిన వారిపై జరిమానా తప్పదని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధ నలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహ నాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

**యువత మంచి మార్గంలో నడవాలి...** ప్రస్తుత సమాజంలో యువత మత్తు, మాదకద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసు కుంటున్నారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితంలో అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

**మహిళలను గౌరవిద్దాం...** మహిళలను గౌరవించాలని, మహిళలు అన్ని రంగాలలో స్వయం సమృద్ధిని సాధించాలని, చైతన్యంతో ముందుకు కదలాలని, తమ పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని, టీవీలలో వస్తున్న సీరియల్స్, సెల్ ఫోన్స్ దృశ్యాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. మహిళలపై అఘాయిత్యాలు నివారిద్దామని మహిళలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు వారికి ప్రజలు సహకరించాలన్నారు. ఒకప్పుడు పల్లెల్లో ఎంతో ప్రశాంతం వాతావరణం ఉండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు కోరారు.

## కనీసం మరమ్మత్తులకు నోచుకోని తాగునీటి ట్యాంకు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలంలోని రామభద్రాపురం పంచాయతీలో బుచ్చన్న కండిగ అదొక చిన్న గ్రామం, సుమారు ఇరవైఐదు కుటుంబాలు గల ఈ గ్రామానికి పదివేల లీటర్ల త్రాగునీటి వాటర్ ట్యాంకును, ఏర్పరిచి సుమారు ముప్పై సంవత్స రాలు కావస్తుంది, ఈ గ్రామంలో కరెంటు ఉన్నంత సమయం బోరు మోటర్ వేస్తేనే గ్రామానికి త్రాగునీరు .కారణం ఈ వాటర్ ట్యాంకు అడుగున ట్యాంకును శుభ్రపరచుటకు అమర్చినటువంటి గేటు వాలు పోవడంతో ట్యాంకు లో పడే నీళ్లు పడినట్లుగానే వెలుపలకు వృధగా పోతూ ఉంటాయి. ఈ సమస్య గత రెండు సంవత్సరములుగా ఉన్నది, గ్రామస్తులకు తగిన త్రాగునీరు కొరతతో పాటు ,ట్యాంకు పరిసర ప్రాంతం కలుపు చెట్ల పొదలతో దుర్భరంగా తయారైంది, సంబంధించిన సర్పంచిని గేటు వాలు మరమ్మత్తు మరియు ట్యాంకు పరిసర ప్రాంతాల శుభ్రపరచమని గ్రామస్తులు కోరగా పంచాయ తీలలో నిధులు లేవంటూ చేతులెత్తేసిన సర్పంచి. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి ఈ త్రాగునీటి ట్యాంకును మరమత్తు చేసి పరిసర ప్రాంతాలను శుభ్రపరచవలసిందిగా గ్రామస్తులు కోరు కుంటున్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఉ.9.30 గం.ల నుండి మ.1గం.వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజకవర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## నా ప్రాణానికి రక్షణ లేదు.. నన్ను నా భర్తను కలపండి

### బాధిత మహిళ మౌనిక వేడుకోలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, పోలవరం గ్రామపంచాయతీ, చింత మాకులపల్లిలో నివాసముంటున్న మా బంధువైన చరణ్ కుమార్‌ను ఒకటిన్నర సంవత్సరం క్రితం ప్రేమించి వివాహం చేసుకున్నా నని, అప్పటినుండి నా భర్తకు సంబంధించిన వారు తమను విడదీయాలని ప్రయత్నిస్తున్నారని పి.మౌనిక ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఆమె మాట్లాడుతూ తన భర్త, మామ, పెద్దమ్మలను అన్యాయంగా జైల్లో పెట్టి తనకు అబార్షన్ చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రాణ భయంతో తప్పించుకుని తిరుగుతున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. పూతలపట్టులోని పోలీసులు, రాజకీయ నాయకులు ఒక్కటై తన కుటుంబాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తన కుటుంబాన్ని రక్షించి,తన భర్తతో తనను కలిసి ఉండేలా సహాయం చేయాలని అధికారులను చేతులెత్తి వేడుకున్నారు.

## టీటీడీ సభ్యుడికి ఘన సన్మానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా రెండవసారి నియమితులైన స్థానిక బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భాను ప్రకాష్ రెడ్డిని ఆదివారం జిల్లా వడ్డెర సంఘం నాయకులు అతని ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ శ్రీవారికి పరమ భక్తుడైన భాను ప్రకాష్ రెడ్డి సామాన్య భక్తులకు భగవంతుడిని మరింత దగ్గర చేశారని, అలాగే శ్రీవారి ఆస్తుల పరిరక్షణ కోసం ఎన్నో విధాలుగా కృషి చేశారని కొనియాడారు. అటవీ ప్రాంతమైన ఏడుకొండల పైకి మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేయడంలో వడ్డెరల పాత్ర కీలకమైందని అన్నారు. అయితే టీటీడీలో వడ్డెర్లకు సరైన గుర్తింపు లేదని, ఇకనైనా లేబర్ కాంట్రాక్ట్ వర్కులు కేటాయించి తమకు బ్రతుకుతెరువు చూపించే విధంగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకునేలా భాను ప్రకాష్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం నేతలు కోనంగి శ్రీరాములు, జెరిపిటి జయరాం విజయ్ రమణ, తిరుమల, కుమార్, షణ్ముగం, రాఘవ, విష్ణు, రాజ్యలక్ష్మి, దాము, రత్నం,తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** అనుమానస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడని గ్రామస్తులు ఆదివారం పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు వివరాల మేరకు వాకాడు మండలం దుగ్గరాజ పట్నం నుండి మల్లం వెళ్లే రోడ్డు ప్రక్కన తాటిచెట్టు పొదల్లో అనుమానస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి పట్ల ఆరా తీస్తున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్య, ఆత్మహత్య అనేది తెలియాల్సి ఉంది.



## నేడు సెయింట్ కనకదాశ జయంతి

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నవంబర్ 18న సెయింట్ కనకదాస జయింతి వేడుకలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 18న ఉదయం 9 గం.లకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సచివాలయంలోని పాత గ్రీవిన్స్ హాల్‌లో సెయింట్ కనకదాస జయింతి అధికారిక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## కాణిపాకం ఆలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు గుంటూరు జిల్లా చౌడవరానికి చెందిన ఓబుల్ శెట్టి వెంకట రామకృష్ణ అనేదాత ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి 1,00,116 రూపాయలు చెక్కు రూపంలో ఆదివారం ఉదయం అందజేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం విరాళదాతకు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు.



# సంక్షేమ సారథి సీఎం బాబు

### కామిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన తెదేపా నేతలు

### గొలుసు దుకాణలపై మాట్లాడే అర్హత మీకు లేదు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ సారథి, పరిపాలన దక్షుడని మండలంలోని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలందరి చేత మన్నలు పొందుకొని భారీమెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు నాయుడుని విమర్శించేస్థాయి ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి లేదని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళికృష్ణా రెడ్డి అన్నారు. మండలంలోని పెళ్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు వారి నివాసం వద్ద ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మాట్లాడే అర్హత మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డికి లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ఖజానాను ఖాళీ చేసి పంచాయితీ నిధులను పక్కదారి పట్టించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో పెట్టారన్నారు. ఇది గమనించిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు మాత్రమే పరిమితం చేసి కూటమి ప్రభుత్వానికి విజయఢంకా మోగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు మాసాలు మాత్రమే అయిందని సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్ని పథకాలను అమలు చేసేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళికను రూపొం దించుకుంటున్నారని దానికి కొంత సమయం పడుతుందన్నారు. గతంలో మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రైవేటు మద్యంషాపుల ను పాడుకొని మద్యం గొలుసు దుకాణాలను భారీగా ఏర్పాటు చేసి గ్రామాల్లో మద్యాన్ని ఏరులైపారించిన మీకు ఇప్పుడు మద్యం గొలుసు దుకాణాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్నిపై బురదజల్లే కార్యక్రమం చేయరాదన్నారు. అదేవిధంగా పెళ్లకూరు మండలాన్ని ప్రశాంతత వాతావరణంలో నడిపించేందుకు గ్రామాల్లో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి, నాగేంద్రప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,సీనియర్ నాయకులు రాజా రెడ్డి,కాటూరు గోపాల్ రెడ్డి ,శిరసనంభేటీ చైతన్యకృష్ణా రెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు, కలవకోలు మునేష్‌లు పాల్గొన్నారు.

## విద్యాపరిరక్షణకై పోరాటాలకు సన్నద్ధం కావాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణకై పోరాటాలకు సన్నద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ ఎస్వీ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకావిష్కరణ మాజీ నగర కార్యదర్శి మోహన్ కుమార్ చేపట్టగా వందలాదిమంది విద్యార్థులతో ఎస్వీ యూనివర్సిటీలో భారీ ర్యాలీ చేపట్టి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కాణాల శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి హాజరై మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ రంగాలకు వ్యతిరేకంగా పోరాడదామన్నారు. యూనివర్సిటీ కేంద్రాలలో విద్యార్థుల హక్కులు కాపాడాలన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని, అందరికీ సమానమైన విద్యా విధానం అందించేందుకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. యూనివర్సిటీలలో జాతీయ విద్యా సంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీట్ల సంఖ్యను కుదించడం వల్ల సుమారు 70వేల మంది ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని, యువకులం పాదయాత్రలో మంత్రి నారాలోకేష్ ఇచ్చిన జీవో నెంబర్ 77ను రద్దు చేస్తానని హామీని నిలబెట్టుకుని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఏఐఎస్ఎఫ్ ఉదయ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, మహేష్, చిన్న, చందు, సూర్య, హరికృష్ణ, సతీష్, చంద్రనాయక్, మల్లికా, శివరామకుమారి, వెన్నెల, నగర్ నాయకులు మోహన్, పులికొండ, గణేష్ అభిలాష్, ఆనంద్, కిషోర్ పాల్గొన్నారు.

## బోయకొండలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను ప్రధాన అర్చకులు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించుకోవడానికి ముడుపులతో క్యూలైన్లు మహిళలతో నిండిపోయింది. ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈఓ ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందితో అమ్మ వారిని దర్శించుకొని, కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుం డా బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, దాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తాతయ్య పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికకు వచ్చేవారు వ్యక్తిగత ఆధార్ కార్డు తీసుకురాండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరుగు "ప్రజా ఫిర్యాదుల వేదిక"కు ఫిర్యాదులు ఇచ్చు వారు తమ ఫిర్యాదులతో పాటు తప్పని సరిగా వ్యక్తిగత ఆధార్ కార్డు తీసుకురావాలని జిల్లా ఎస్పీ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో కోరడమైనది. ఈ విషయాన్ని అందరూ గమనించి సహకరించవలసినదిగా కోరుతున్నారు.

# 24న కార్తీకమాస వనవిహారం

### కార్తీక సంధ్యా అకాడమీ పిలుపు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆర్యవైశ్యుల కార్తీక సంధ్య అకాడమీ వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 24వ తేదీ ఆదివారం తిరుపతి సమీపంలోని ముక్కోటి శ్రీ అగస్తీశ్వరస్వామి ఆలయం పక్కనున్న శ్రీ నారాయణి గార్డెన్స్ నందు "కార్తీకమాస వనవిహార" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అకాడమీ గౌరవ అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఈ మేరకు వనవిహారంకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అకాడమీ ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు. నరసింహులు మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా కార్తీక వన భోజన కార్యక్రమాన్ని ముక్కోటి నందు ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. 24వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో మొదటగా ఉదయం 9 గంటలకు నెల్లి చెట్టు పూజ, అల్పాహారం అనంతరం 10:30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 11:30కు పిల్లలకు ఆటల పోటీలు,మధ్యాహ్నం 1గంటకు "వన విందు భోజనం" అనంతరం పెద్దవారికి ఆటల పోటీలు,సాయంత్రం 4-30 కు అల్పాహార తేనీటి విందు అనంతరం 5 గంటలకు ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానం చేయబడుతుందన్నారు. కార్యక్రమంలో చివరగా లక్కీ డ్రా తీసినప్పుడు ఉన్నవారిలో రెండు జంటలకు అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శన సౌకర్యం, అదేవిధంగా లక్కీడ్రా ద్వారా ఒకరికి బంగారు నాణెం అందజేయబడుతుందని ఆయన వివరించారు. కావున తిరుపతి నగరంలోని ఆర్యవైశ్యులందరూ సకుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో "కార్తిక సంధ్య అకాడమీ"మాజీ అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాసులు,ప్రస్తుత అధ్యక్షుడు కొండపల్లి సురేష్,కార్యదర్శి శ్యామ్ సుందర్,కోశాధికారి చేపూరి మధుసూదన్ రావు,సభ్యులు పామిడి రామ్మూర్తి,పాశం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.






# తిరుపతిలో 5కే వాక్ విజయవంతం

**- ప్రీటర్మ్ బేబీస్ పై అవగాహన కల్పిద్దాం**
**- మేయర్ డా. అర్. శిరీష**
**- నవజాత శిశువులను కాపాడేందుకే 5కే వాక్**
**- ఐఏపీ అధ్యక్షులు డా. ఏఆర్ రెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రీ టర్మ్ బేబీస్‌పై అవగాహన కల్పిస్తూ అంకుర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో 5కే వాక్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ డా.అర్ శిరీష హాజరుకాగా, అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.వంశీ కృష్ణ సంయుక్తంగా 5కే వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ ర్యాలీ తెలుగుతల్లి విగ్రహం నుంచి ఉదయం అరున్నర గంటలకు ప్రారంభించి రేణిగుంట రోడ్డులోని అంకుర హాస్పిటల్ వద్ద వరకు సాగింది. నెలలు నిండకముందే జన్మించిన నవజాత శిశువులను కాపాడుకునేందుకు ప్రీటర్మ్ బేబీస్ ఎదుర్కొనే సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం మన అందరి సామాజిక బాధ్యతని మేయర్ డాక్టర్ శిరీష తెలియజేశారు. అమ్మ గర్భంలో నలుసుగా మొదలై ఆపై అపురూప శిల్పంలా రూపాంతరం చెంది బిడ్డగా ఎదగడానికి మనకు నవ మాసాల గడువు ఉంటుందన్నారు. ఈ గడువు కంటే ముందుగానే పసిబిడ్డ భూమి మీదకు వస్తే పలు రకాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, నెలలు నిండకుండానే పుట్టినప్పుడు ఆ నవజాత శిశువులో అనేక సమస్యలు కనిపించే అవకాశం ఉందని తెలిపారు. ఒకప్పుడు నెలలు నిండని పిల్లలకు చికిత్స అంతంత మాత్రమే ఉండేవి, కానీ ఇప్పుడు ఆధునిక వైద్యంతో అన్ని రకాల రక్షణ ఏర్పాట్లు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ జిల్లా అధ్యక్షులు డా.ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ...విలక్షణమైన మన ప్రకృతిలో ప్రతీ అంశానికి కాల వ్యవధి ఉన్న విధంగానే అమ్మ గర్భంలో బిడ్డగా ఎదిగి పరిపూర్ణమైన శిశువుగా రూపుదిద్దుకుని ఆపై మన లోకంలోకి రావడానికి నవ మాసాల సమయం పడుతుందన్నారు. అలాకాకుండా 9 నెలలకు ముందే ఆ పసిగుడ్డు ఈ లోకంలోకి వస్తే వచ్చే సమస్యలు అనేక సమస్యలు వస్తాయని తెలియజేశారు. అందుకే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను ప్రతి సంవత్సరం నవంబర్ 17న ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే జరుపుకుంటారని తెలిపారు. ఐఏపీ ప్రధాన కార్యదర్శి డా. వీఎస్ అంజన్ కుమార్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ముందస్తు జననం, నెలలు నిండని శిశువులు, వారి కుటుంబాల ఆందోళనల గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డా.వీఎస్ అంజన్ కుమార్ సూచించారు. ప్రతి సంవత్సరం సుమారుగా మిలియన్ల మంది పిల్లలు ముందస్తుగా జన్మనిస్తున్నట్లు లెక్కలు చెపుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా జన్మించిన మొత్తం 10 మంది శిశువులలో ఒకరు ప్రీటర్మ్ బేబీ ఉన్నారని అంకుర హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా.వంశీ కృష్ణ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు అకాల పుట్టుక ప్రధాన కారణం నెలలు నిండని జననమే కారణమని ప్రముఖ నియోనటాలజిస్ట్ డా.జగదీష్ తెలియజేశారు. నవ జాత శిశువు పరిరక్షణకై ప్రతి సంవత్సరం నవంబర్ 17న ప్రీ మెచ్యూర్ డేని నిరీక్షిస్తున్నామని, నెలలు తక్కువగా జన్మించిన చిన్నారులను కాపాడుకోవడం కోసం ప్రస్తుతం వైద్య రంగంలో అనేక రకాల అధునాతన వైద్య సదుపాయాలు అం అందులో అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ గైనకాలజిస్ట్ డా.రేష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏపీ ట్రెజరర్ డా.సతీష్ బిల్లా, డాక్టర్ తేజస్విని, డాక్టర్ దినేష్, డాక్టర్ పృథ్వి, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ పార్థ సారథి, డా. రవిచంద్ర, అంకుర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌కు స్వాగతం

## నారా రామ్మూర్తి నాయుడికి డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నారా రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని తీసుకుని రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు డాలర్స్ గ్రూప్ చైర్మన్, టీడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రి నారా లోకేష్ కు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం తో పాటు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నారా లోకేష్ తో పాటు బయలుదేరి నారావారిపల్లికి చేరుకున్నారు. నారావారిపల్లెలో అంత్యక్రియలకు హాజరై నారా రామ్మూర్తి నాయుడు పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ మంచే మా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు అని అన్నారు. ఆయన మరణం ప్రజలందరికీ తీరన లోటని, ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ అధికార లంచనాలతో అంత్య క్రియలు జరిగాయి. పాడె మోసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్, కుటుంబ సభ్యుల వెంట డాలర్స్ ఉన్నారు.

# నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

# శ్రీ సిటీలో ఘోర రోడ్డు ప్రమాదం

**- బీహార్‌కు చెందిన ఇద్దరు యువకుల మృతి**
**- చెట్టును ఢీకొన్న మినీ కంటైనర్ వ్యాన్**

**తడ శ్రీ సిటీ, మేజర్ న్యూస్:** శ్రీ సిటీలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు మేరకు తడ కెఏఆర్ క్యాంటీన్ నుండి శ్రీ సిటీలోని ఓ పరిశ్రమకు టీ సప్లై చేస్తున్న మినీ వ్యాన్ వెళుతుండగా శ్రీ సిటీ ట్రిబుల్ ఐటీ పరిశ్రమకు సమీపంలో రోడుపైకి గొర్రెలు రావడంతో వాటిని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో వ్యాన్‌లో ఉన్న బీహార్‌కు చెందిన డ్రైవర్, క్యాటరింగ్ చేసే యువకులు సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ సిటీ పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో మృతదేహాలను వెలికి తీశారు పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాసులకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.







## ఉత్తరాది మఠం పీఠాధిపతిని మర్యాద పూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్

**తిరుమల మేజర్ న్యూస్:** ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ స్వామీజీని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమలలోని ఉత్తరాది మఠానికి చైర్మన్ దంపతులు ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులకు స్వామీజీ ఆశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ సనాతన ధర్మవ్యాప్తిని విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్వామీజీ చైర్మన్‌కు సూచించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

**- దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టి బాపిరెడ్డి**

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి బాపిరెడ్డి ఆదేశాలకు మేరకు దేవస్థానంలో భక్తులు, ఆలయ సిబ్బంది ఎవ్వరు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి బాపిరెడ్డి దేవస్థానంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. వారు పరిశీలించే సమయంలో హోంగార్డు. సెక్యూరిటీ సిబ్బంది అటెండర్ ఫోన్లో మాట్లాడుతుండగా కార్య నిర్వహణాధికారి గమనించి ఒక హోంగార్డుని సరెండర్ చేయమని చెప్పి నలుగురు సెక్యూరిటీ గార్డులను విధులు నుంచి తొలగించి ఒక అటెండర్ కాంట్రాక్ట్ బేసిస్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానంలో అన్నదాన సత్రంలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. భోజనం చేస్తున్న భక్తులను భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. దేవస్థానం సరుకులు స్టోర్ గదిని పరిశీలించి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రేణిగుంట చేరుకున్న రామ్మూర్తి నాయుడు పార్థీవదేహం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, అంకుష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు పార్థివ దేహం ఆదివారం ఉదయం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంది. విమానాశ్రయం నుండి తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి అంబులెన్స్‌లో నారావారిపల్లికి తరలించిన జిల్లా యంత్రాంగం. ఆదివారం ఉదయం బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో రామ్మూర్తి నాయుడు పార్టీవ దేహాన్ని తీసుకుని వచ్చారు. పార్థివ దేహంతో పాటు మంత్రి నారా లోకేష్, ఇతర బంధువులు వచ్చారు. నారావారి పల్లెకు చంద్రబాబు చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి చంద్రబాబుతో పాటు నారావారిపల్లికి మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ రోడ్డు మార్గాన బయలుదేరారు.



**రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని**
**-గవర్నర్ రాధాకృష్ణన్**

రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్. ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో అయనను కలిసి సానుభూతిని తెలిపారు. అనంతరం రోడ్డు మార్గాన నారావారిపల్లెకి బయలుదేరి వెళ్ళారు.

## సీఎం చంద్రబాబు స్వాగతం పలికిన సుధీర్ రెడ్డి



చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తినాయుడు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు హైద రాబాదులో మృతి చెందడంతో చంద్రగిరి నియోజక వర్గం నారావారిపల్లెలో జరిగే అంతక్రియల కార్యక్ర మంలో పాల్గొనేందుకు రేణిగుంట అంతర్జాతీయ విమా నాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికిన శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి. వీటితోపాటు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్. అనంతరం రోడ్డు మార్గాన నారావరపల్లికి బయలుదేరారు.

## సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వివిం థామస్ ఆది వారం స్వాగతం పలికి అభివాదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామమూర్తి నాయుడు మృతి చెందడంతో సీఎం తమ సొంత గ్రామానికి వెళ్లడానికి రేణిగుంట విమానాశ్ర యంలో దిగారు. ఎమ్మెల్యే థామస్ సీఎంను కలిసి స్వాగతం పలికారు.

## శివయ్య సేవలో తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొల్లి శెట్టి శ్రీనివాస్



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్ బొల్లి శెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ఎఈవో విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.

## కాణిపాకం వరసిద్ధినికి రూ.6 లక్షల విరాళం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్టుకు చిత్తూరు జిల్లా ఐరాల మండలం చినకాంపల్లి గ్రామానికి చెందిన దివంగత బాలకృష్ణా రెడ్డి, మనవరాళ్లు చైతన్య రెడ్డి,రోహిత్ రెడ్డి లు 5,1,116 లక్షలు రూపా యలు, స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టుకి 1,00,116 రూపాయలు మొత్తం 6,1,0,232 లక్షలు రూపాయలను చిత్తూరు జిల్లా పలమనేరు కి చెందిన ఎం.కృష్ణయ్య అనే దాతలు ఆదివారం ఉదయం ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు ,ఆలయ సూపర్ డెంట్ కోదండపాణిలు చేతులు మీదగా వేరు వేరుగా అందజేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం విరాళ దాతలకు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు చిత్రపటాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ అధికార లాంఛనాలతో మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు

**- తమ్ముడి పాడె మోసిన ఏపీ సీఎం చంద్రబాబు, లోకేష్, కుటుంబ సభ్యులు**
**- నారావారిపల్లెలో ముగిసిన రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు**

తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచే యడంతో పాటు ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేసి చంద్రగిరి నియోజకవర్గం ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన ఓ మాస్ నాయకుడిని కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు నియోజకవర్గం ప్రజలు అంతకు ముందు ఏపీ సీఎం చంద్రబాబు సొంతూరు చంద్రగిరి మండలం నారావారిపల్లెలో ఉంచిన రామమూర్తి నాయుడి పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాల్ని సమర్పించి ఘన నివాళి అర్పించారు. 1994 లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. రామమూర్తి నాయుడు చేసిన మంచి పనులను మరువలేని నియోజకవర్గ ప్రజలు ఆయన భౌతిక కాయాన్ని చూసేందుకు తండోపతండాలుగా రావడం చూస్తుంటే.., రామమూర్తి నాయుడు ఎంత గొప్ప నాయకుడో అవగతం అవుతోందని తెలుసుకుంది. నారా రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో జరిపారు ఈ కార్యక్రమంలో పలువురు గవర్నర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, సినీప్రముఖులు, రాజకీయ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**- తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్**

## నారా రామ్మూర్తి నాయుడుకు పలువురు ప్రముఖులు నివాళ్లు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రయలు ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారపల్లెలో విశేష జనవాహిని మధ్య ప్రముఖులు నివాళలు అర్పించారు,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్,కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యే లు ఉన్నత స్థాయి అధికారులను, సినీప్రముఖులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు,స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రామ్మూర్తి నాయుడికి ఆరణి మదన్ నివాళి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరులు నారా రామ్మూర్తి నాయుడు పార్థివ దేహానికి ఎమ్మెల్యే కుమారుడు తన యుడు ఆరణి మదన్ నివాళులర్పించారు. నారా వారి పల్లికి చేరుకున్న రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు స్థానికులు కడసారి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆదివారం నారావారిపల్లి లోని రామ్మూర్తి నాయుడు పార్థివ దేహానికి జనసేన నాయకులు ఆరణి మదన్, టిడిపి నగర ప్రధానకార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్ నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** రామమూర్తి నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటని టీడీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీనెలవల సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకు లతో కలిసి రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు లాంటి మంచి మనిషి మనమధ్యలో లేకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ,పాల్గొన్నారు.



## నియోజకవర్గానికి రూ.100 కోట్ల నిధులు మంజూరు

**- ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎన్డీఏ ప్రభుత్వానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రధానంగా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు గంగ ప్రాజెక్ట్‌కు రూ.879 కోట్లు. ఎస్ఎస్ కాల్వకు 66 కోట్లు, శ్రీసిటీ ఐఐటీ కు 19 కోట్లు, రేనిగుంట సబ్‌స్టేషన్‌కు రూ.76.89 కోట్లు కేటాయించడం ద్వారా మాప్రాంతం అభివృద్ధికి గొప్ప దిశానిర్దేశం ఇచ్చారు. గత 150 రోజుల్లో మా నియోజకవర్గానికి రూ.100 కోట్లకుపైగా నిధులు తీసుకురావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.మా ప్రజలు అవసరాలు కోసం నిరంతరం కృషి చేస్తూ. అభివృద్ధి మార్గాన్ని సజీవం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది అని తెలిపారు.

## రామ్మూర్తి నాయుడుకి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు నివాళులు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరులు మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడుకు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లిలో మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షులు తక్కలపాటి ప్రకాష్ నాయుడు. గోగినేని భాస్కర్ నాయుడు. జనకిరామా నాయుడు. ప్రభాకర్ నాయుడు. గోగినేని సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**నారా రామమూర్తి నాయుడుకి కోలా ఆనంద్ శ్రద్ధాంజలి :** మహారాష్ట్ర గవర్నరు సిపి రాధా



కృష్ణన్‌తో కలసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి. అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆదివారం నారావారి పల్లెలో నారా రామమూర్తి నాయుడు భౌతకకాయాన్ని సందర్శించి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుని కలసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం కరపత్రాలు ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జనవరి 5న జరిగే హైందవ శంఖారావం బహిరంగ సమావేశం కరపత్రాలను విభాగ్ సంఘ చాల క్ ఆవిష్కరించారు. ఆదివారం మండలంలోని కొండ కింద పల్లి ధర్మరాజుల ఆలయంలో సమావేశం జరిగింది. విశ్వ హిందూ పరిషత్ హైందవ శంఖారావం కార్వేటి నగరం మండలంలో జరగనున్నట్లు వారు తెలిపారు. అనంతరం హైందవ శంఖారావం కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా రోశయ్య, నిధి ప్రాముక్‌గా రోహిత్ రాజు, సహ ప్రముఖ గా అశోక్, రవాణా ప్రాముక్ గా మనోహర్, సహ ప్రాముఖ్‌గా రామకృష్ణారెడ్డి, మీడియా ప్రాముఖ్‌గా పాముల శేషాద్రి కుమార్, ప్రచార ప్రాముక్ గా కృష్ణయ్య లను ఏర్పాటు చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో 1986 సంవత్సరంలో ఉపాధ్యాయ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉల్లా సంగా ఉత్సాహంగా పలకరింపులు గత జ్ఞాప కాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడి పారు. ఈ సమ్మేళనంలో నెల్లూరు, కడప కర్నూలు, అనంతపూరు, చిత్తూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి హాజరు కావడం విశేషం. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 38 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకోవడం జీవితంలో మధురానుభూతిని పునరుత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ కార్యక్రమం నిర్వహణ నేటి విద్యార్థులకు ఆదర్శనీయమన్నారు ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ ఎంవి లోకనాథం మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పని చేయడం అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా తమ గురువులైన ఎంవి లోకనాథం కుసుమ కుమారి యోగానందములను ఘనంగా సన్మానించారు అదేవిధంగా తమతో విద్యనభ్యసించి ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న సహచరులను పదవి విరమణ చెందిన సహచరులను ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికలు అందజేశారు.

## పార్టీ బలోపేతానికి నాయకుల కృషి అభినందనీయం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** అర్బన్ మండలంలో బిజెపి బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమని గూడూరు అర్బన్ రిటర్నింగ్ ఆఫీసర్,చిత్తూరు జిల్లా ఇన్చార్జి రాటకొండ విశ్వనాథం తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేస్తారని, ఈప్రక్రియలో భాగంగా గూడూరు నియోజకవర్గ పరిధిలో 8వేలకు పైగా సభ్యత్వాలు ఇప్పటికే నమోదు అయ్యాయని చిత్తూరు జిల్లా ఇన్చార్జి, గూడూరు మండల ఆర్‌ఓ విశ్వనాథం తెలిపారు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి అర్బన్ మండల సమావేశాన్ని అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదు అయిన సభ్యత్వాలను జిల్లా కమిటీకి పంపుతారని, అక్కడ వాటిని పరిశీలించిన అనంతరం క్రియా శీలక సభ్యులను ఎంపిక చేస్తారన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వర రావు, జిల్లా మహిళా కార్యదర్శి బిందు రెడ్డి,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, ఈరోబో యిన వెంకటేశ్వర్లు, యువ నాయకులు ద యాకర్, ఉపాధ్యక్షులు సురేష్‌బాబు, ప్రభా కర్, రావుల శ్రీనయ్య, బాలమణి , సురేష్, డి.శ్రీనివాసులు, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు :డా. విఆర్ రాసాని

~~తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: నేటి అధునిక సాంకేతిక~~ యుగంలో యువతకు విజ్ఞాన భాండాగారాలు గ్రంధాలయాలని, పుస్తక ప్రాశస్త్యం చాటిచెప్పడానికి మరో గ్రంథాలయోద్యమం రావాలని ప్రముఖ సాహితీవేత్త, ఏపి సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు డా.వి.ఆర్.రాసాని పిలుపునిచ్చారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుపతి ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో “ప్రజా కళావేదిక” ఆధ్వర్యంలో ఘనంగా కవి సమ్మేళనాన్ని జిరసం ప్రధానకార్యదర్శి మన్నవ గంగాధర్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా కళావేదిక వ్యవస్థాపక ఛైర్మన్ అరవ జయపాల్, శాఖ గ్రంధాలయాధికారి జె. శివప్రసాద్ కలిసి చక్కగా నిర్వహించారు. సభకు ముఖ్య అతిధులుగా ప్రముఖ నవలాకారుడు, కథారచయిత డా. రాసాని, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రచయిత్రి డా. కృష్ణవేణి, ఎంఇఓ హేమామాలిని పాల్గొని ప్రసంగించారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవడానికి పుస్తకాలు దోహదపడతాయన్నారు. ఉన్నత వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి, మనిషికి ఎన్నో మార్గాలున్నాయన్నారు. అన్నింటిలోకెల్లా అత్యుత్తమమైనది పుస్తక పఠనమేనన్నారు. పుస్తకాల ఆలయమైన గ్రంథాలయాలు ఆ గ్రంథాలయాల పండుగైన గ్రంథాలయ వారోత్సవాల గురించి నేటితరం తెలుసుకోవాలన్నారు.



**అలరించిన కవిసమ్మేళనం:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా పలువురు ఆలపించిన కవితాగానం, జానపదం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమం ఆసాంతం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కవిసమ్మేళనంలో కవులు, కళాకారులు సురేంద్ర రొద్ద, నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రమణ్యం, డా. కొత్వాలు అమరేంద్ర, యువశ్రీ మురళి, రాళ్లపల్లి రజని, బెజవాడ నాగమణి, రుక్మిణి రెడ్డి, మునిరత్నం, సుమతి, లింగుట్ల వెంకటేశ్వర్లు, గోపాల్, ఆర్టీసి సుబ్రమణ్యం, జిఎస్ ప్రసాద్, డా.యామిని పుట్టా, డా. ఆశి రమణమ్మ, రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కవులు జానపద కళాకారులను గ్రంథాలయ అధికారి జి శివప్రసాద్ ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు.

## గిరిజన గురుకుల బాలికలకు మెరుగైన వైద్యం అందించండి

**– రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :**తిరుపతి గిరిజన గురుకుల బాలికల వసతి గృహం విద్యార్థులు త్వరితగతిన కోలుకునే విధంగా మెరుగైన వైద్య సహాయం అందించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ వైద్యాధికారులను ఆదేశించారు. తిరుపతి ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో 17 మంది అస్వస్థతకు గురై రూయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పమ్మ గాయత్రి, అపర్ణ, విద్యార్థులను ఆదివారం పరామర్శించి వారికి అందుతున్న



వైద్య సేవలను ఆసుపత్రి వైద్యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ జరిగిన సంఘటనపై అధికారులతో కమిటీ ని నియమిస్తామని, బాధితులకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు ఆహార పదార్థాలు తయారీ, మానవ తప్పిదం లేదా వంటకు ఉపయోగించే వస్తువులు, తదితర కారణాల వలన ఇటువంటి ఘటన జరిగి ఉండవచ్చని, ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే తాము ఆయా ప్రదేశాన్ని సందర్శించి, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలుతీసుకుని బాధితులకు అండగా నిలుస్తున్నామన్నారు. విద్యార్థులకు పూర్తిగా ఆరోగ్య పరిస్థితి కుదుటపడిన తరువాత మాత్రమే ఆసుపత్రి నుండి పంపాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు మల్లికార్జున, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తోట వారి కార్తీక మాస దామోదర వ్రతం

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** స్థానిక అలిపిరి సమీపంలోని దివ్యా రామంలో ఆదివారం తోట కుటుంబాల సామూహిక కార్తీకమాస దామోదర వ్రత పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అర్చక స్వాములు తొలుత కలశ స్థాపన చేసి,గణపతి పూజ, నవగ్రహ శాంతి పూజ నిర్వహించారు. తులసి, ఉసిరి మొక్కలకు నూతన వస్త్రాలను అలంకరించి దామోదర వ్రతం, సుమంగళి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజల అనంతరం తోట కుటుంబాల వారు వనభోజన మహోత్సవం ఘనంగా జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన తోట కుటుంబాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహకులు తోట బాలాజీ,తోట అమర్ నాథ్ మాట్లాడుతూ తాము ప్రతి ఏటా ఇలా కలుసుకుంటూ పూజలు నిర్వహిస్తూ భక్తితో సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



## తొట్టంబేడు గ్రంథాలయం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శాఖా గ్రంథాలయంలో తొట్టంబేడులో కవి సమ్మేళనం జరిగింది. గ్రంథాలయ ఆవశ్యకతను వివరిస్తూ కవి తమకవితా రూపంలో పఠనం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి హరి క్రిష్ణ మాట్లాడుతూ పుస్తకం హస్త భూషణం అని. మంచి పాఠకుడు మంచివక్త కాగలరని అన్నారు. అనంతరం కవి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత కయ్యూరు బాల సుబ్రమణ్యంని గ్రంథాలయ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## 3520రూ విలువచేసే 110 మద్యం బాటిళ్లు పట్టివేత



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాజులూరు గ్రామంలో 3520 రూపాయలు విలువ చేసే 110 మద్యం బాటిళ్లను సూళ్లూరుపేట ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ సీఐ కె సురేంద్రబాబు తన సిబ్బందితో కలిసి కాదలూరు గ్రామంలో సోదాలు నిర్వహించి పట్టుకున్నారు. సీఐ వివరాలు మేరకు కాదలూరు గ్రామంలో అంబురు నవీన్ (29) సూళ్లూరుపేట లోని ప్రైవేట్ షాపులలో ఒక్కొక్క షాపు నందు మూడు బాటిల్లు చొప్పున తీసుకొని గ్రామంలో అధిక ధరలకు అమ్మి జీవనం సాగిస్తున్నాడని ఆ గ్రామంలో నుండి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ ప్రేమ్ కుమార్, ఎం సురేష్, కానిస్టేబుల్ ఎం మోహన్ రావు పాల్గొన్నారు.

## తిరుపతిలో కార్తీక మహా దీపోత్సవానికి ఏర్పాట్లన్నీ పూర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో నేడు రాత్రి నిర్వహించనున్న కార్తీక మహాదీపోత్సవానికి టిటిడి చేపట్టిన విస్తృత ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. హెచ్ డీపీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మహా దీపోత్సవానికి భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని టిటిడి కోరుతోంది. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించనున్నారు. ఇందులో భాగంగా మహిళలు కూర్చుని దీపాలు వెలిగించేలా దీపపు దిమ్మెలు, నేతి వత్తులు ఏర్పాటు చేస్తున్నారు. మైదానం మొత్తం తివాచీలు, ఒక్కో దీపపు దిమ్మె వద్ద తులసి మొక్కను ఉంచనున్నారు. కార్యక్రమం అనంతరం మహిళలకు ఈ మొక్కలను అందిస్తారు. వేదికను శోభాయమానంగా పుష్పాలతో, విద్యుత్ దీపాలు, వేదిక ఇరువైపులా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సెట్టింగ్ లు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మీపూజకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. టిటిడి పరిపాలనా భవనం ప్రధాన ద్వారాల నుంచి ఆవరణం మొత్తం అరటి చెట్లు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైదానంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసారు.

## ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌కు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి సత్కరించారు. శ్రీశ్రీనివాస లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి గుండాల గోపీనాథ్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తిరుపతి అధ్యక్షులుగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి సభ్యులు మల్లరపు రవి ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి పసుపులేటి సురేష్ పాల్గొన్నారు.

## నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం : మున్సిపల్ కమిషనర్



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కే చిన్నయ్య తెలిపారు. నగరపాలక కార్యాలయంలో ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా పుర ప్రజల నుంచి వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రంథాలయంలో కవులకు సన్మానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం కవి సమ్మేళనం 15 కవులతో జరిగిందని గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు మాధవ రెడ్డి మాట్లాడుతూ.... కవుల అక్షర కూర్పుతో లోక కళ్యాణం కోసం చక్కటి కవితలు సాహిత్యం చరిత్ర నీతి కథలు రచించి భావితరాలను సన్మార్గంలో ముందుకు వెళ్లేలా చేసేవాడే కవి అని తెలిపారు. అనంతరం జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ... కవి లేని ప్రపంచం అజ్ఞాన అంధకారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులను సాహితీవేత్తలను సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 35 మంది విద్యార్థినిలు వారి కవితలను చదివి వినిపించి కవి సమ్మేళన సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పార్థసార,జక్కన్న, సయ్యద్ మొహిదీన్, యోగా గురువు నందగోపాల్, గిరిధర్ మూర్తి మల్లీ చెట్ల దేవేంద్ర పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు తెలుగుగంగ నీరు విడుదల.



**డక్కిలి మేజర్‌న్యూస్:** మండలంలో పలుగోడు వద్ద తెలుగుగంగ 4 వ బ్రాంచి కాలువకు ఆదివారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలుగుగంగ నీటిని విడుదల చేశారు. తొలుత ఆయన గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీరా, గదులు, పూలు నీటిలో వదిలి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుగంగ నీటితో రైతుల పొంటలను సంరక్షించే బాధ్యతను తాను తీసుకొంటున్నట్లు పిరకట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంటలు కాపాడెందు 1150 క్యూసెక్ ల నీటిని విడుదల చేయడం జరిగిందనినారు. రైతులు ఈ నీటితో చెరువులను నింపుకొని పంటలు కాపాడు కోవాలని సూచించారు. గడిచిన 5ఏళ్ళ వైసీపీ నీటిని నిల్వచేయకుండా రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుగంగ ఈ ఈ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఏ రామచంద్రయ్య, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, రంగినేని రాజా, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బాబు అగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు లార్డ్ బేడన్ పావెల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పెళ్లి మండపం. బేరివారి మండపం. బిక్షల గోపురం ఇతర ముఖ్య ప్రదేశాలలో ట్రాఫిక్ పై ప్రజల్లో ప్ల కార్డులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ పార్వతి స్కౌట్ తనాజ్. సాయికిరణ్. రామ్ సాయి స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవా సంస్థ పేదలపెన్నిధి

**- డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**
**- లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఆర్కాట్ కృష్ణప్రసాద్**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవసేవే మాధవ సేవగా భావించి లయన్స్ క్లబ్ లాంటి సేవా సంస్థలు పేదల పాలిటి ప్రనిధిగా నిలుస్తున్నాయని, అలాంటి సంస్థలలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ లాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులు అవసరమని పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కొనియాడారు. లయన్స్ క్లబ్ తిరుపతి శ్రీశ్రీనివాస నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం తిరుమల బైపాస్ రోడ్డు లోని ఓ ప్రైవేటు హోటల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, అతిథులుగా లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు చంద్ర రెడ్డి, భక్తవత్సల రెడ్డి, ప్రతాప్ యాదవ్ లు హాజరయ్యారు. లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు సమక్షంలో లయన్స్ క్లబ్ తిరుపతి శ్రీశ్రీనివాస వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె సి లోకేష్, మబ్బు వాసుదేవరెడ్డి, కార్యదర్శిగా జగన్నాథం, కోశాధికారిగా బెల్లంకొండ సురేష్, కోర్డినేటర్ జి డా.వంశి, డైరెక్టర్లుగా ఈశ్వర్ రెడ్డి, ఈశ్వర్ ప్రకాష్, బాసికర్ల రఘు, కమలమ్మ, శాంతి లను ఎంపిక చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవాగుణం కలిగిఉండాలని, దానికి మంచి విలువలు గల సంస్థ ను ఎంచుకోవడం చాల ముఖ్యమని, అందులో ప్రపంచప్రఖ్యాతిగాంచిన లయన్స్ క్లబ్ సంస్థలో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. సేవా తత్పరులుగా ఉన్న ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పై మరింత బాధ్యత పెరిగిందని ముఖ్య అతిథి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ తిరుపతి శ్రీశ్రీనివాస చార్ట్ ను, సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు రామచంద్ర రెడ్డి, సోమయ్య , వికాస్, రాజేంద్రప్రసాద్, శేషాద్రి పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకుఆర్థిక భరోసా కల్పించడం కోసం పార్టీ అధిష్టానం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిందని తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని బీఎంఆర్ నగర్‌లో ఉన్న కట్టా వెంకట రమణారెడ్డి నివాసం వద్ద పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు ప్రమాదవశాత్తు ఇబ్బందులు జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించడం కోసం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పనిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి ఆపరేషన్లకు 45 మంది ఎంపిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధరితో నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం ప్రభుత్వ బాలుర హైస్కూల్లో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరంను ఏర్పాటు చేశారు. దాదాపు ఈ శిబిరానికి దాదాపు 180 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 45 మందికి ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగింది.వీరికి రేపు బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం శివ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ హైందవ శంఖారావం బహిరంగ సభ ఆహ్వానం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం ఖండ సన్నహక సభ ఈ సమావేశం లో విభాగ్ సంఘచాలక్ మాట్లాడుతూ విదేశీ దురాక్రమణ నుండి స్వాతంత్ర్యం వచ్చినా మన దేవాలయాలు కానుకలు, ముడుపులు ప్రభుత్వ అధికారుల, దుర్వినియోగం అవుతున్నాయి. కొన్ని రాజకీయ పార్టీలు సెక్యులర్ ముసుగులో హిందూ సంప్రదాయాలను నాశనం చెయ్యాలని సంకల్పం చేసుకొని దేవాలయాలను తమ గుప్పెట్లో పెట్టుకొని ఆలయ వ్యవస్థను ఒక పథకం ప్రకారం నాశనం చేస్తున్నాయి. అందుకోసం దేవాలయాలలో దేవాదాయ ధర్మాదాయ అన్యమత ఉద్యోగులను తొలగించాలి. దేవాలయాలు ట్రస్టు బోర్డు లో రాజకీయపార్టీలతో ప్రమేయం లేకుండా హిందూ భక్తులకు మాత్రమే ఉండాలి అని 2025 జనవరి 5 తేది జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభ కు వేలాదిగా తరలివచ్చి మనయొక్క సభను జయప్రదం చేయాలని కోరారు. అలాగే కరపత్రం ఆవిష్కరించారు. ఖండ హైందవ శంఖారావం కమిటీ సమావేశంలో ప్రకటించారు. ఖండ కన్వీనర్ గా రోశయ్య, సహ కన్వీనర్ రోహిత్ రాజు, నిధి ప్రముఖ్ హనుమంత్, సోషల్ మీడియా ప్రముఖ్ హేమశేఖర్, ప్రచార ప్రముఖ్. కృష్ణయ్య, ప్రచార సామాగ్రి వితరణ ప్రముఖ్ గా విశ్వనాథ్ రెడ్డి సభ్యులుగా చిన్నస్వామిరెడ్డి,ప్రకాష్, రమిసెట్టి రాజశేఖర్ గోవిందయ్య, సుమన్, ప్రభాకర్ శెట్టి, జ్యోతి రెడ్డి, గుణశేఖర్ హైందవ శంఖారావం కమిటీ ఏర్పాటు చేశారు.

## బోగస్ పట్టాలతోనే భూ సమస్యలు : తహశీల్దార్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో బోగస్ పట్టాలతోనే భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తహసిల్దారు రమేష్ బాబు అన్నారు. ఆదివారం వెదురుకుప్పం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బండి నాగరాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో రెవెన్యూ సమస్యలపై తహసిల్దారు మాట్లాడుతూ మండలంలో ఎక్కువ గా బోగస్ భూ పట్టాలు ఉన్నాయని, దీంతో నిజమైన రైతులకు అన్యాయం జరుగుతోందని, బోగస్ పట్టాలను వేరేయడానికి తాను తన సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో సివిల్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దారులు ఆక్రమణ లాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు తహసిల్దారు విలువ ఇవ్వడం లేదని పలువురు సభ దృష్టికి తేవడంతో అటువంటి విధానాన్ని తాను అనుసరించడం లేదని, ప్రజా ప్రతినిధులకు ఇవ్వవలసిన గౌరవం ఇస్తున్నట్లు సభలో వివరించారు. అనంతరం జడ్పీటిసి మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయంలో రైతులకు సంబంధించిన ఫైలు సైతం లేవని, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయని అన్నారు.బొమ్మేపల్లి ఎంపీటీసీ భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ ఎంపీటీసీ పరిధిలో ఒకటిన్నర కిలోమీటర్ల దూరం వరకు వీధి దీపాలు వెలుగుతుండే వని, ప్రస్తుతం అధికారులు వీధి దీపాలు వెలగకుండా డిస్కనెక్షన్ చేయడం ఎంతవరకు సబబు అని విద్యుత్ అధికారులను నిలదీశారు. దీంతో ఏఈ మాట్లాడుతూ విద్యుత్ దీపాలకు ఎస్టిమేషన్ వేపించుకొని పంచాయతీ తీర్మానాలను సమర్పించాలని సభ్యులకు సమాధాన మిచ్చారు. అనంతరం గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ పంచాయతీ పరిధిలోని బొట్టా వారి పల్లి చెరువు తెగిపోయే ప్రమాదంలో ఉండడంతో అధికా రుల ఆదేశాల మేరకు పనులు చేయించానని, తనకు రావలసిన బిల్లులు చెల్లించడం లేదన్నారు. పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ చేపించుకున్న రైతులను అధికారులు ముప్పతిప్పలు పెట్టిస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీడీవో అమర్నాథ్, ఎస్సై వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

**ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మండల కార్యాలయాల సముదాయంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన ఆయా శాఖల అధికారులు శాఖల వారీగా సమీక్ష నిర్వహించి, నివేదికను సమర్పించారు. ఆయా గ్రామాల్లో స్థానిక సమస్యలను సమావేశం దృష్టికి సర్పంచులు, ఎంపిటిసిలు తీసుకువచ్చారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్న ఎంపీపీ విజయలక్ష్మి వర్షాల నేపథ్యంలో ఆయా గ్రామాల్లో పారిశుధ్య నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, మండల ఉపాధ్యక్షురాలు రాయపు సుబ్బమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మస్తాన్ సాహెబ్, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, తహసిల్దార్ ఐవి ప్రసాద్, ఏపిఎం గున్నయ్య, ఏపీఓ చెన్నయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ సుధీర్, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




## రామ్మూర్తి నాయుడి పాడే మోసి రుణం తీర్చుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో అసువులు వాసిన విషయాన్ని తెలుసుకొని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచార వదనంతో అంత్యక్రియలలో సర్వం తానై పాల్గన్నడు. రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచిన విషయం తెలియడంతో ఎమ్మెల్యే పులివర్తి నాని పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు. నారావారి పల్లిలో అంత్యక్రియలకు కావలిసిన ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు. తిరుపతి విమానాశ్రయం నుంచి రామ్మూర్తి నాయుడు మృతదేహాన్ని పులివర్తి నాని స్వయంగా, యువ నాయకుడు, ఐటి, విద్య శాఖామంత్రి నారా లోకేష్‌తో పాటు అంబులెన్సులో తీసుకుని నారావారి పల్లెకు చేరుకున్నారు. ఒక వైపు పలు ప్రాంతాల నుంచి వచ్చిన పమ్రుఖులను పలకరిస్తరీ చంద్రగిరి తెలుగు తమ్మలకు సూచనలిస్తరీ పులివర్తి నాని ముందుకు సాగారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, కుటుంబ సభ్యులతో కలసి పాడే మోసి రుణం తీర్చుకున్నారు. నారా రోహిత్ తండ్రికి దహన సంస్కారాలు చేశారు. నారా రామ్మూర్తినాయుడి పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. హర్యానా గవర్నర్ చండీగఢ్ రాజ్ భవన్ నుంచి భండారు సత్యనారాయణ, మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, అనధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, ఇతరులు నివాళులర్పించారు.



## మండల అధికారి సేవలు భేష్

**వృత్తిపట్ల అంకితభావం**

**మండల వ్యవస్థలో క్లిష్టతరమైన పనిని సుసాధ్యం చేయడం**

**గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు చేరువ**

**ప్రజల మన్ననలు పొందుతున్న తడ మండల ప్రజా పరిషత్ అధికారి నెల్లూరు విజయ్ కుమార్**



**తడ, మేజర్‌న్యూస్:** మండల వ్యవస్థలో ఉద్యోగం అంటే కత్తి మీదసాము వంటిది, సవాలతో కూడు కున్న డిపార్ట్మెంట్. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పైఅధికారుల కనుసన్నల్లో పరిపాలన చేయాలి. ప్రధానంగా రాజకీయ ఒత్తుళ్లు ఆఫీసు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజల అభీష్టం మేరకు పరిపాలన చేస్తేనే జిల్లా స్థాయి అధికారులు మండల ప్రజల మన్నలను పొందుతారు. ప్రజలఅభీష్టం మేరకు నిర్వహిస్తున్న అధికారే తడ మండల ప్రజాపరిషత్ అధికారి నెల్లూరు విజయ్‌కుమార్. మండలంలో 18 పంచాయతీల లో ఉన్న 16సచివాలయాల పరిధిలోని ప్రజల సమస్యలను సెక్రటరీ, సచివాలయం సిబ్బంది ద్వారా తెలుసుకొని పైఅధికారులకు చేరవేసి వారికి తక్షణం పరిష్కారం చూపుతూ విధులలో అలసత్వం ప్రదర్శించవద్దు అంటూనే ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు ముఖ్యంగా 18 పంచాయతీలలో 5879 పెన్షన్ దారులకు 1తేదీనే 97% ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లు ఇస్తున్నారు. అదేవిధంగా రెండు కోట్ల రూపాయలతో గ్రామాల్లో సీసీ.రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపడుతున్నారు. తన వద్ద ఉన్న కిందిస్థాయి ఉద్యోగస్తులకు ప్రజాసమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించ వద్దని ప్రజలకు సేవ చేస్తేనే వారి మనసుల్లో స్థానం ఉంటుందని ఉద్భోదిస్తున్నారు.

**వృత్తి పట్ల అంకితభావం అవసరం...** వృత్తినే దైవంగా భావించి ప్రజలకు సేవ చేసినప్పుడు ప్రతి ఉద్యోగికి ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రభుత్వ కొలువులు కొందరికి మాత్రమే దక్కుతుందని పెద్ద చదువులు చదివి ప్రభుత్వ కొలువులు దొరక్క ప్రైవేటు కొలువుల్లో ఉన్న ప్రభుత్వ కొలువు అనేది దేవుడిచ్చిన వరంగా భావించినప్పుడే మనం చేస్తున్న వృత్తికి న్యాయం చేసినప్పుడు మనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేస్తేనే బాగుంటుందని ఎంపిడీవో తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు.

**మాటలు కాదు చేతల్లో చూపాలి...** అంకితభావం వృత్తి పట్ల నిజాయితీ ఎప్పటి పనిని అప్పుడే పరిష్కరిస్తూ ముందుకు వెళితేనే ప్రభుత్వ కొలువులు సులభమేనని వృత్తిపట్ల ధైర్యం అంకితభావం ఉంటే ఎంతటి పనైనా అవలీలగా చేదించవచ్చును అన్నారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఎదగాలంటే గ్రామాల్లో ఉన్న ప్రజలకు చెరువులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కొని పరిష్కరిస్తేనే ప్రజల మన్నలను పొందుతారనీ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని తన మనసులో మాటను తెలిపారు.

## కాణిపాకం ఆలయంలో భక్తుల రద్దీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో అదివారం సెలవు దినము, వివాహాలు అధికంగా ఉన్నందున భక్తులు రద్దీ పెరిగింది. స్వామివారి సందర్శనార్థం క్యూలైన్లలో భక్తులు బారులు తీరినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఎప్పటికి అప్పుడు పర్యవేక్షించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా స్వామి వారిదర్శనం చేసుకున్నారు. ఈమేరకు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది తనవంతు సేవలు అందించారు.



## ఓ మాస్ నాయకుడిని కోల్పోయాం

**మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు మృతి బాధాకరం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నారావారిపల్లెలో రామమూర్తి నాయుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన చిత్తూరు ఎంపీ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పార్టీకి అంకితభావంతో పనిచేయడంతో పాటు. ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేసి వారి హృదయాలలో జరగని ముద్ర వేసిన ఓ మాస్ నాయకుడిని కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన అంత్యక్రియలను, ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో నిర్వహించారు. అంతకు ముందు ఏపీ సీఎం చంద్రబాబు సొంతూరు నారావారిపల్లెలో ఉంచిన రామమూర్తి నాయుడి పార్థివ దేహానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పుష్పగుచ్చాన్ని సమర్పించి, ఘన నివాళి అర్పించారు. వెలుపల కొచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 1994లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. రామమూర్తి నాయుడు చేసిన మంచి పనులను మరువలేని నియోజకవర్గ ప్రజలు. ఆయన భౌతిక కాయాన్ని చూసేందుకు తండోపతండాలుగా రావడం చూస్తుంటే, రామమూర్తి నాయుడు ఎంత గొప్ప నాయకుడో అవగతం అవుతోందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఆయన మృతి నియోజకవర్గానికి తీరని లోటన్నారు. రామమూర్తి నాయుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. చిత్తూరు ఎంపీ వెంట మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్.మనోహర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, చిత్తూరు పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, టిడిపి యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నాయకులు అఖిల్ తదితరులు ఉన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## పదోన్నతి పై వెళ్లిన సన్మానించిన ఎంపీపీ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన త్యాగరాజు పదోన్నతి పై నింద్ర మండలం సీనియర్ అసిస్టెంట్ గా వెళ్లిన త్యాగరాజును ఎంపీపీ లతా బాలాజీ, ఎంపీడీవో చంద్రమౌళి కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇతను చేసిన సేవలు కొనియాడారు.

## నారా రామ్మూర్తి నాయుడుకు శ్రద్ధాంజలి

**- శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రగిరి మాజీ శాసన సభ్యులు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడుకి శ్రద్ధాంజలి ఘటించటం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు ప్రత్యక్షంగా 1992 నుండి రాజకీయాలకు రావడం జరిగిందని అంతకు మునుపు అన్న అయినటువంటి నారా చంద్రబాబు నాయుడుకి చేదోడుగా ఉన్నాడని 1994లో టిడిపి తరఫున చంద్రగిరి నుండి ఎన్నికయినాడని తెలియజేశారు. శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ఎన్నో గ్రామాలకు రోడ్లు మంచినీరు, బస్సు సౌకర్యం కల్పించాడని కాణిపాకం ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. రామ్మూర్తి నాయుడు రాజకీయాల్లోకి రాక మునుపు కాంట్రాక్టు పనులు. తెలుగు గంగ కాలువ పనులు చేసేయడని తెలిపారు. మా తండ్రితో మంచి సంబంధం ఉండేదని చాలా మృదు స్వభావి అని అందర్నీ కలుపుకొని పోయేవాడని కొనియాడారు. ఆయన చనిపోవడం చాలా బాధాకరమని ఆయన ఏ లోకంలో ఉన్న ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించరు.

## డైట్ లోవేదిక నిర్మాణానికి విరాళం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** డైట్ పూర్వ విద్యార్థులుగా తమ విద్యా సంస్థలో తమ బ్యాచ్ గుర్తుగా వేదిక నిర్మాణానికి లక్ష 75 వేల రూపాయలను డైట్ ప్రిన్సిపాల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజుల నాగేశ్వరరావు ఎస్ఎస్ నాయుడు ఆనందమం దడి, మురుగన్ శేఖర్ నరసింహులు పట్టాభి అరుణ గాయత్రి గీత సుహాసి ని వెంకటేశ్వర్లు శంకరయ్య సుప్రసాద్ వివిధ జిల్లాల నుండి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంఘం డైరీ మాధవ రెడ్డి దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ చేశారు. జే.వి.వి.అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన నా స్నేహితుడు మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జే.వి.వి గత15 నెలలుగా విభిన్న ప్రతిభావంతులైనటువంటి వారందరికీ ప్రతి నెల మూడవ ఆదివారం కూరగాయలు గుడ్లు పంపిణీ చేయడం జరుగు తుందని, ఈ కార్యక్రమం మా జే.వి.వి కి ఎంతో సంతృప్తిని ఇస్తుందని మరియు వికలాంగులు అందరూ కూడా మీకు తెలిసిన చేతివృత్తులను ఎంచుకొని తద్వారా మీ ఆదాయాన్ని మెరుగుపరుచుకోవాలని మీకు అవసరం అయితే జనవిజ్ఞాన వేదిక అండగా ఉండి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి.అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, గుర్రం విజయ్ బాబు, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, జానా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వైష్ణవీ దేవి మొదటి వార్షికోత్సవం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని పుదిపట్ల గ్రామం లో వెలసి ఉన్న స్వయంభు వైష్ణవీ దేవి మొదటి వార్షికోత్సవాలు కార్తీక మాసం బహుళ చవితి 19-11-2024న మంగళ వారం జరుగునని,మొదట పంచామృతాభిషేకం అనంతరం సామూహిక సౌందర్యలహరి,లలితా సహస్రనామ స్రోత్తం పారాయణం జరుగునని కావున మండలం లోని ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్మాణ దాత శ్రాళణి వినోద్ లు తెలియజేశారు.




## తప్పుడు పద్ధతులు ద్వారా దొంగ పట్టాలు సృష్టించిన ముని రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**కొనుగోలు చేసిన బాధితులకు న్యాయం చేయండి**

**- సాంబయ్యపాళెం రైతులు**




**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** సాంబయ్యపాలెంలో ముని రెడ్డి అనే వ్యక్తి మమ్మల్ని మోసం చేశాడని వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని తొట్టంబేడు మండలం సాంబయ్యపాళెం గ్రామానికి చెందిన రైతులు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి తమ ఆవేదన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అన్నపూర్ణమ్మకు చెందిన పట్టా భూమి సాంబయ్యపాళెం పంచాయతీ చెరుకు నాగప్పనాయుడుకండ్రిగ మజరా గ్రామంలో సర్వే నంబరు 50/10లో 3 ఎకరాలు 22 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని వెంచర్ గా మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ వెంచర్ లో ఇంటి స్థలాలును కొనుగోలు చేసి నిబంధనలు ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నారు. వెంచర్ వేయక ముందు అన్నపూర్ణమ్మకు ఈ భూమి దగ్గోలు పోలిరెడ్డి కుమారులు మునిరెడ్డి. లక్ష్మణరెడ్డి. సుబ్బారెడ్డిలు నుంచి సంక్రమించిందని చెప్పారు. ఇలా ఐదు సార్లు జరిగిన మార్పులకు సంబంధించిన మూల పత్రాలు కూడా అన్నపూర్ణమ్మ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆ రికార్డులు ప్రకారం 50/10లో 3 ఎకరాలు 22 సెంట్లు అన్నపూర్ణమ్మకు సంక్రమించింది. ఇన్ని మూలపత్రాల రికార్డు ఉండగా దగ్గోలు మునిరెడ్డి సాంబయ్యపాళెం చెల్లమ్మ పేరుతో 0.50 సెంట్లు నకిలీ రికార్డులతో రిజిస్ట్రేషన్ చేశారని ఇందుకు కొంత మంది రెవెన్యూ అధికారులు తమ సహకారం అందించినట్లు ఆరోపించారు. మునిరెడ్డి దొంగ పట్టా సృష్టించి ఒక ఎకరా 50 సెంట్లు తన వారసురాలు సాంబయ్యపాలెం పద్మావతికి బహుమానంగా ఇచ్చినట్లు రెవిన్యూ రికార్డులలో చేర్చడం జరిగిందన్నారు. ఎటువంటి భూమి లేకపోయినా కొంత మంది రెవెన్యూ అధికారులు సహకారంతో గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో నకిలీ రిజిస్ట్రేషన్ ద్వారా పట్టాలు సృష్టించి ఆ భూమంతా తమదేనంటూ దౌర్జన్యానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరు స్పందించడం లేదని వాపోయారు. ప్రస్తుతం ఆ వెంచర్ లో కొత్తగా హద్దురాళ్లు నాటి తమ సొంతమైనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి ఇరుపక్షాల వద్దనున్న రికార్డులను పరిశీలించి అసలు గుట్టును తేల్చి నకిలీ పట్టాలను, తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు చేసి బాధితులుగా మిగిలిన 30 మందికి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు అమరణ నిరాహారదీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మధు రెడ్డి, దినేష్, రామిరెడ్డి, సుమలత, శివ, బి.చెంచు కృష్ణ నాయుడు, చెంచురెడ్డి, ఓ.వెంకటేశ్వర్లు, రాజేంద్ర, ఓ.ముని కుమారి, సుధాకర్, మునీశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పలసరుకుల పంపిణీ

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ %జ =% రెడ్డి ఆసరా పథకం ద్వారా డాక్టర్ జనార్దన్ రెడ్డి ,డాక్టర్ రోహిణి ఆర్థిక సహకారంతో 20 మందివృద్ధులకు నెలకు



సరిపడా సరుకులను పంపిణీ చేచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీకి రెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుంచి ప్రతినెల మూడవ ఆదివారం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమా నికి ఆర్థిక సహకారమందిస్తూ, ప్రోత్సహిస్తున్న డా.జనార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి ధన్యవాదాలు అని అన్నారు. సెక్రెటరీ దేశిరెడ్డి ప్రజెంద్ర రెడ్డి మాట్లాడుతూ రాజపోషకులు, సంఘం ఉపాధ్యక్షులు అయిన డాక్టర్ జనార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి డాక్టర్ సి ఆర్ రెడ్డి పేరు మీద పేదలకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని, వారు విద్య, వైద్యం, సంక్షేమం అనే లక్ష్యంతో సింహపురి రెడ్డి సంక్షేమం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండి శ్రీనివాసులు రెడ్డి, ఎరమాక కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, లక్కు కృష్ణారెడ్డి, హరనాద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ మహా కుంబాభిషేక ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ గురుమూర్తి

**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నపాండూరు వడ్డిపాలెం లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ భూమి నీలాదేవి సమేత శ్రీనివాసయ ఆలయ మహా సంప్రోక్షణ కుంబాభిషేక ఉత్సవాలలో భాగంగా ఆదివారం తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి ,వైయస్సార్సీపి సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి



రాజేష్ లు పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు శంకరాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు అలాగే ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, మాధవయ్య, మహేంద్ర, వెంకటేష్ , పరమేష్ , గురవయ్య, తులసి,లు ఇతర సభ్యులతో కలసి శాలువాలతో సత్కరించి స్వామి వారిప్రసాదాలను అందజేశారు. వారి వెంట కార్మిక విభాగం మాజీ అధ్యక్షులు బీరేంద్ర వర్మ ,సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి ,తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ రాకేష్ ,మండల పార్టీ అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి, ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి ,జె సిఎస్ కన్వీనర్ చిన్న ,పార్టీ నేతలు చిలమత్తూరు భాస్కర్ రెడ్డి,హరిబాబు రెడ్డి, పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి,వినోద్ యాదవ్ దుద్దు వేణు ,రమ ణయ్య, శోభన్ యాదవ్, శిబి చక్రవర్తి,శివా యాదవ్, వరద రాజులు, దయాకర్, జయ కృష్ణ,లోక, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు...

## కేంద్ర ప్రభుత్వం తీరుపై పోరుకు సిద్ధం కండి




**సూళ్లూరుపేటరూరల్ మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పేర్కొన్నారు. ఆదివారం సూళ్లూరుపేట సిపిఐ కార్యాలయంలో తొండా రమణయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు తీరుపై ప్రజలు కలిసి కట్టుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలు రైతులు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి నెలల్లో విద్యుత్ చార్జీలు పెంపుదల 'స్మార్ట్ మీటర్లు ఏర్పాటు . విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ. రాష్ట్రంలో శరవేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోసం చేయడం జరుగు తుందన్నారు. 26న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా దర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా ప్రజానీకం పాల్గొని సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో సూళ్లూరుపేట నియోజిక వర్గం కార్యదర్శి సుధాకరరెడ్డి ' చంద్ర శేఖర్ రెడ్డి ' రాధాక్రిష్ట 'శ్రీరాములు ' రమణయ్య' పార్ద శారది 'ఇలపా నాగేంద్ర 'వినోద్. ఆనంద్' నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.